సాక్షి ఖమ్మం

ఆదివారం । 2 । జూన్ । 2024



ఫిట్'లెస్' స్కూల్ బస్సులు

బడులు తెరిచే సమయం సమీపిస్తున్నా ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాలు బస్సులకు ఫిట్‌నెస్ సర్టిఫికెట్ తీసుకోవడంపై శ్రద్ధ చూపడం లేదు. 8లో



విద్యుత్ సమస్యలా...?

విద్యుత్ సంబంధిత సమస్యలపై ఫిర్యాదు చేసేందుకు ఏఈలు, ఏడీఈలు, డీఈల ఫోన్ నంబర్లను అధికారులు వెల్లడించారు. 8లో

గరిష్టం / కనిష్టం
40° / 27°

వాతావరణం

జిల్లాలో ఆదివారం ఉదయమే ఎండ మొదలవుతుంది. మధ్యాహ్నానికి ఉష్ణోగ్రత మరింత పెరుగుతుంది.

న్యూస్‌రీల్

శ్రీవారికి ప్రత్యేక పూజలు

ఎర్రుపాలెం: మండలంలోని జమలాపురం శ్రీ వేంకటేశ్వరస్వామి వారి ఆలయంలో శనివా రం ప్రత్యేక పూజలు జరిగాయి. శ్రీవారి పాదం, స్వామి మూలవిరాట్‌కు పంచామృతాభిషేకం జరిపించిన అర్చకులు, ఆతర్వాత నిత్య కల్యా ణం, పల్లకీ సేవ నిర్వహించారు. ఈఓ జగన్మో హన్‌రావు, చైర్మన్ శ్రీరామచంద్రమూర్తి, సూప రింటెండెంట్ విజయకుమారి పాల్గొన్నారు.

మండల కేంద్రాలకు పాఠ్య, నోట్ పుస్తకాలు



పాఠ్య పుస్తకాలు అందజేస్తున్న డీఈఓ

ఖమ్మం సహకారనగర్: ప్రభుత్వ, ప్రభుత్వ అనుబంధ విద్యాసంస్థల్లోని విద్యార్థులకు ఉచితంగా పంపిణీ చేయనున్న పాఠ్య, నోట్ పుస్తకాలు జిల్లాకు చేరాయి. వీటిని ఖమ్మంలోని గోదాం నుంచి శనివారం డీఈఓ సోమశేఖర శర్మ ఆధ్వర్యాన మండల కేంద్రాలకు తరలిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 6,84,740 పాఠ్య పుస్తకాలకు గాను 4,51,570, 3,94,314 నోట్ పుస్తకాలు సైతం వచ్చాయని పేర్కొన్నారు. వీటిని మండల కేంద్రాలకు, ఆపై పాఠశాలలకు తరలించి బడి తెరిచిన మొదటిరోజే విద్యార్థులకు పంపిణీ చేయను న్నామని తెలిపారు. గోదాం మేనేజర్ ఎస్‌కె.ర ఫీ, ఉద్యోగులు సాజీద్‌ఖాన్, జీఎస్.ప్రసాద్, రాంప్రసాద్, సీమన్, బహదూర్, శ్రీకాంత్, రాణి, అన్వేష్, మాధవరావు పాల్గొన్నారు.

'రాజధాని' చార్జీతో లహరిలో ప్రయాణం

ఖమ్మంమయూరిసెంటర్: ఆర్టీసీ ప్రయాణికు లకు మెరుగైన, సౌకర్యవంతమైన సేవలందిం చేందుకు లహరి పేరుతో ఏసీ, నాన్ ఏసీ బస్సు లను తీసుకురాగా మంచి ఆదరణ లభిస్తోంద ని ఖమ్మం ఆర్‌ఎం సీహెచ్.వెంకన్న తెలిపారు. ఈనేపథ్యాన లహరి ఏసీ, నాన్ ఏసీ బస్సుల చార్జీలు ఇక నుండి రాజధాని ఏసీ, సూపర్‌ల గ్జరీ బస్సులతో సమానంగా ఉండనున్నాయని వెల్లడించారు. ఖమ్మం డిపో నుండి బెంగుళూ రుకు, సత్తుపల్లి, మణుగూరు డిపోల నుండి బీహెచ్‌ఈఎల్‌కు, కొత్తగూడెం డిపో నుండి పాల్వంచ-మియాపూర్ వరకు, భద్రాచలం నుండి విశాఖపట్నంకు లహరి బస్సులు నడు పుతున్నట్లు తెలిపారు. రాజధాని, సూపర్‌లగ్జరీ చార్జీలతో లహరి ఏసీ, నాన్ ఏసీ బస్సుల చార్జీ సమానం కానున్నందున ప్రయాణికులు సద్వి నియోగం చేసుకోవాలని సూచించారు.

బీటెక్ పరీక్షా కేంద్రం మార్పు

ఖమ్మం సహకారనగర్: ఖమ్మం రూరల్ మండ లం పొన్నెకల్లులోని శ్రీచైతన్య ఇంజనీరింగ్ కళాశాలలో ఈనెల 4న లోక్‌సభ ఓట్ల లెక్కింపు జరగనున్నందున బీటెక్ చివరి సంవత్సరం రెం డో సెమిస్టర్ పరీక్ష కేంద్రాన్ని మార్చినట్లు కలెక్టర్ వీ.పీ.గౌతమ్ తెలిపారు. కళాశాలలో ఇక్కడ ఈనెల 3, 4వ తేదీల్లో జరగాల్సిన పరీక్షలను ఖమ్మం రూరల్ మండలం దరిపల్లి అనంత రాములు ఇంజనీరింగ్ కాలేజీలో నిర్వహిస్తామని వెల్లడించారు. మిగతా పరీక్షలు యథావిధిగా కొనసాగుతాయని తెలిపారు. ఈమేరకు శ్రీచైత న్యలో పరీక్షలు రాసే విద్యార్థులు ఈ మార్పును గమనించాలని కలెక్టర్ సూచించారు.

సంబురాల కాంతులు!



విద్యుత్ లైట్ల వెలుతురులో కలెక్టరేట్



జిల్లా పరిషత్ కార్యాలయం



ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయం

– స్టాఫ్ ఫొటోగ్రాఫర్

పండుగలా పదేళ్లు..!

సాక్షి ప్రతినిధి, ఖమ్మం: తెలంగాణ రాష్ట్రం ఏర్పడి పదేళ్లు పూర్తవుతున్న సందర్భాన్ని పం డుగలా నిర్వహించేందుకు ఏర్పాట్లు పూర్త య్యాయి. 2014 జూన్ 2న రాష్ట్ర ఆవిర్భావం నుంచి ఇప్పటివరకు పరిశీలిస్తే జిల్లా అభివృద్ధి పథంలో వడివడిగా అడుగులు ముందుకేసిం ది. విద్య, వైద్యం, సాగునీటి రంగాలు, ప్రజలకు కావాల్సిన మౌలిక వస తుల వంటి అంశాల్లో ప్రగతి నమోదైంది. ఒకప్పుడు నిధుల లేమితో సమస్యల గూడుగా ఉన్న జిల్లా అభివృద్ధి బాట పట్టింది. ఈ నేపథ్యాన ఆవిర్భావ వేడుకలను కలెక్టరేట్లలో ఆదివారం నిర్వహించ నుండగా.. ఉదయం 9 గంటలకు ఖమ్మం, కొత్తగూడెంలో కలెక్టర్లు వీ.పీ.గౌతమ్, ప్రియాంక ఆల జాతీయ పతాకాలను ఆవిష్కరిం చి పోలీస్ బలగాల నుంచి గౌరవ వందనం స్వీకరిస్తారు. ఈ మేరకు పదేళ్ల కాలంలో వివిధ రంగాల్లో ఉమ్మడి జిల్లాలో నమోదైన అభివృద్ధిపై కథనం.



సాగునీటి ప్రాజెక్టులకు శ్రీకారం

భక్త రామదాసు ప్రాజెక్టుతో తిరుమలా యపాలెం, కూసుమం చి, నేలకొండపల్లి, ముదిగొండ, ఖమ్మం రూరల్, సూర్యాపేట జిల్లా మోతె, మహ బూబాబాద్ జిల్లాలోని మరిపెడ మండలాల్లో ని ఆయకట్టుకు నీరు అందుతోంది. ఈ ప్రాజెక్టు పరిధిలో 58,750 ఎకరాల ఆయకట్టు ఉంది. ఇక గోదావరి జలాలను కృష్ణానది ఆయక ట్టులో ఎత్తిపోసేలా చేపట్టిన సీతారామ ప్రాజెక్టు పనులు కొనసాగుతున్నాయి. ఈ ప్రాజెక్టు పూర్త యితే ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని ఆరు లక్షల ఎక రాల పైచిలుకు పంటలతో పచ్చ దనం పరుచుకో నుంది. పదేళ్ల క్రితం జలసవ్వడితో నిండుకుండల్లా ఉన్న చెరు వులు కాలక్రమేణా ఆక్రమణకు గురికావడం, అం తేకాకుండా పూడిపోవడంతో ఆయకట్టు తగ్గింది. ఇక ఆక్రమణలు తొలగించడంతో పాటు ఆయ కట్టు పెంచడమే లక్ష్యంగా ప్రభుత్వం మిషన్ కాక తీయ పేరుతో పూడిక తీయించింది. ఇలా ఖమ్మం జిల్లాలో 1,415 చెరువుల్లో పూడికతీయడంతో నీటి నిల్వ సామర్థ్యం పెరిగి చివరి ఆయకట్టు వరకు సాగు నీళ్లు అందుతున్నాయి. భద్రాద్రి జిల్లాలో రూ.5,485 కోట్లతో 1,660 చెరువులను పునరుద్ధరించగా ఆయకట్టు 33 వేల ఎకరాల నుంచి 1.15 లక్షల ఎకరాలకు పెరిగింది.



భక్తరామదాసు ఎత్తిపోతల పథకం పంప్ హౌస్

నేడు తెలంగాణ దశమ వార్షికోత్సవం

- రాష్ట్రం ఏర్పడ్డాక వివిధ రంగాల్లో ఉమ్మడి జిల్లా అభివృద్ధి
- సాగునీటి ప్రాజెక్టులు, వైద్య రంగంలో పురోగతి
- జిల్లా విభజన, మండలాలు, నూతన జీపీల ఏర్పాటుతో దరిచేరిన పాలన
- హరితహారంతో పరుచుకున్న పచ్చదనం



కలెక్టరేట్

ఒకే చోట పలు శాఖలు..

2016 అక్టోబర్ 11న జిల్లాల విభజన జరిగింది. ఖమ్మం నుంచి కొత్తగూడెం కేంద్రంగా భద్రాద్రి జిల్లా ఏర్పడింది. పాత 21 మండలాలతోనే ఖమ్మం జిల్లా ఏర్పడగా.. కొత్త గూడెం జిల్లాలో పాతవి 17 మండలాలు సహా కొత్తగా ఆరు మండలాలు ఏర్పాటయ్యాయి. కాగా, వైరా నియోజకవర్గంలోని జూలూరుపా డు మండలం భద్రాద్రి జిల్లాలో ఉండగా.. భద్రాద్రి జిల్లా ఇల్లెందు నియోజకవర్గంలోని కామేపల్లి మండలాన్ని ఖమ్మం జిల్లాలో చేర్చా రు. అనంతరం ఖమ్మం జిల్లా రఘునాథపాలెం మండలం వి.వెంకటాయపాలెంలో నూతన కలెక్టరేట్ నిర్మాణం చేసి 32 శాఖలను ఒకే చోటకు చేర్చగా, భద్రాద్రి జిల్లా కలెక్టరేట్‌ను కొత్తగూడెం-పాల్వంచ పట్టణాల మధ్య నిర్మిం చి 45 శాఖలను ఒకే చోటకు చేర్చడంతో ప్రజాపాలన మరింత చేరువైంది. అంతేకాక ఖమ్మం జిల్లాలో కొత్తగా 167, భద్రాద్రి జిల్లాలో 276 గ్రామపంచాయతీలు ఏర్పడడంతో పాలన ప్రజల దరికి చేరింది.

చేరువైన వైద్యం

పదేళ్ల సమయంలో వైద్య రంగం బాగా మెరుగుపడింది. ఖమ్మం, కొత్తగూడెంకు ప్రభుత్వ మెడికల్ కళాశాల లు మంజూరయ్యాయి. వైద్య విద్య అందుబాటు లోకి రావడమే కాక జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆస్పత్రుల్లో వైద్య సేవలు మరింతగా పెరిగాయి. అలాగే, ఖమ్మం జిల్లాలోని సత్తుపల్లి, పెనుబల్లి, కల్లూరు, మధిర, వైరా, భద్రాద్రి జిల్లాలోని ఇల్లెం దు, అశ్వారావుపేట, చర్ల ప్రభుత్వ ఆస్పత్రులు అప్‌గ్రేడ్ అయ్యాయి. ఫలితంగా ప్రభుత్వ ఆస్పత్రుల్లో ప్రసవాలు పెరగడంతో పాటు గుండె సంబంధిత సేవలు కూడా అందుబాటులోకి వచ్చాయి.



ప్రభుత్వ వైద్య కళాశాల

'బడి' బాగుపడింది..

విద్యారంగాన్ని ప్రభుత్వం ప్రాధాన్య తగా తీసుకుంది. తొలి విడతగా మన ఊరు – మన బడి కింద ఖమ్మం జిల్లాలో 426 పాఠశాలలను అభివృద్ధి చేయగా, భద్రాద్రి జిల్లాలో 368 పాఠశాలలను ఎంపిక చేయగా 275 పాఠశాలలను తీర్చిదిద్దారు. మరో 96పాఠశాలల్లో పనులు చురుగా సాగుతున్నాయి. విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా తరగతి గదుల నిర్మాణం, ఫర్నిచర్ వంటి వసతులు సమ కూర్చారు. ఆ తర్వాత అమ్మ ఆదర్శ పాఠశాలల కింద ఖమ్మం జిల్లాలో 753 పాఠశాలలను ఎంపిక చేశారు. ఇందులో 217 పాఠశాలల్లో పనులు పూర్తయ్యాయి. కాగా, పాలేరు నియోజకవర్గానికి ఇంజనీ రింగ్ కళాశాల మంజూరు కావడంతో సాంకేతిక విద్య అందుబాటులోకి వచ్చినట్లయింది.



ముస్తాబైన పోలేపల్లి ప్రాథమిక పాఠశాల

రూపు మారిన పట్టణాలు

పాత జిల్లా కేంద్రంమైన ఖమ్మంలో కొత్త కార్పొరేషన్, బస్టాండ్ నిర్మాణమే కాక లకారం ట్యాంక్‌బండ్, నగరం చుట్టూ రెండు వరుసల రహదారులు, డివిజన్‌కో పార్కుతో కొత్త అందం సంతరించుకుంది. ఎన్టీ ఆర్ సర్కిల్, ఇల్లెందు క్రాస్‌రోడ్డు, శ్రీశ్రీ సర్కిల్, కాల్వొడ్డు, జెడ్పీ సెం టర్లను అందంగా తీర్చిదిద్దారు. ఒకప్పుడు మురికి కూపంగా ఉన్న గోళ్లపాడు చానల్ పార్కుల మయ మైంది. గోళ్లపాడు చానల్‌ను అండర్‌గ్రౌండ్ డ్రెయినేజీగా ఆధునికీకరించి.. పైన పార్కులు, బస్తీ దవాఖానా, గ్రంథాలయాలు ఏర్పాటు చేశారు. నగర వాసులకు అనుకూలంగా వాకింగ్ ట్రాక్‌లను నిర్మించారు. ఇదేవిధంగా కొత్తగూడెం, ఇల్లెందు, పాల్వంచ పట్టణాల్లోనూ పార్క్‌లు, కూడళ్ల అభివృద్ధి జరిగాయి.



ఖమ్మంలోని లకారం ట్యాంక్‌బండ్

పచ్చని హారం

తెలంగాణ పచ్చని హారంగా మారాలనే ఉద్దే శంతో గత ప్రభు త్వం 2015లో హరితహారం కార్యక్రమాన్ని ప్రవేశపెట్టింది. తొమ్మిది విడత ల్లో అన్ని ప్రభుత్వ శాఖలు ప్రతిష్టా త్మకంగా తీసుకుని ఏటా వర్షాకాలంలో మొక్క లు నాటే కార్యక్రమాన్ని చేపట్టాయి. ఈ కార్య క్రమం నిరంతరంగా సాగుతుండడంతో జిల్లా లో అటవీ ప్రాంతం పునరుజ్జీవం పొందింది. ఖమ్మంలో జిల్లాలో 63,941.900 హెక్టార్ల అటవీ ప్రాంతం ఉండగా, భద్రాద్రి జిల్లాలో 10.13 లక్షల ఎకరాల అటవీ విస్తీర్ణం ఉంది. ఖమ్మం జిల్లాలో మొత్తం 35 రిజర్వు ఫారెస్ట్ బ్లాక్‌లకు గాను 20 ఫారెస్ట్ బ్లాక్‌ల్లో మొక్కలు నాటి పునరుజ్జీవం పోశారు. 2015 నుంచి 2023 వరకు 15,71,72,000 మొక్కలు నాటడం లక్ష్యం కాగా.. 10,34,74,000 మొక్క లను నాటారు. మొక్కలు నాటడంతోపాటు వాటి సంరక్షణపైనా దృష్టి సారించారు. ఇక ఈ ఏడాది 2024లో 31.06 లక్షల మొక్కలను నాటాలని లక్ష్యంగా నిర్ణయించారు. భద్రాద్రి జిల్లాలో 2015 నుంచి 2023 వరకు 1064.82 లక్షల మొక్కలు నాటాలని లక్ష్యంగా నిర్ణయిం చగా 1161.20 లక్షల మొక్కలు నాటారు. ఈ ఏడాది 46.60 లక్షల మొక్కలు నాటాలని నిర్ణ యించారు.



రిజర్వాయర్ ఖాళీ

- డెడ్‌స్టోరేజీకి పడిపోయిన వైరా రిజర్వాయర్
- ప్రస్తుతం 6.8 అడుగుల మేరకే నీరు
- సకాలంలో వానలు పడకపోతే ఖరీఫ్ కష్టమే..
- ఆందోళనలో ఆయకట్టు రైతాంగం



అడుగంటి ఎడారిని తలపిస్తున్న వైరా రిజర్వాయర్

వైరా: వందేళ్ల క్రితం నిర్మించిన జిల్లాలోని వైరా రిజర్వాయర్ రైతుల పాలిట కల్పతరువులా నిలు స్తోంది. సుమారు 19 మైళ్ల మేర జలప్రవాహంతో కొనసాగే ఈ రిజర్వాయర్ సుమారు 25 వేల ఎక రాల ఆయకట్టుకు నీరు అందిస్తోంది. అంతేకాక రిజర్వాయర్‌ను నమ్ముకుని సుమారు 2 వేల మత్స్య కారుల కుటుంబాలు జీవిస్తుండగా.. జిల్లాలోని 11 మండలాల ప్రజలకు నిత్యం కోటి లీటర్ల మేర తాగు నీరు ఇక్కడ నుంచి సరఫరా అవుతోంది. అయితే, వర్షాభావ పరిస్థితులతో ఈసారి రిజర్వాయర్ అడు గంటే స్థితికి చేరింది. పూర్తిస్థాయి నీటి మట్టం 18.4 అడుగులు కాగా ప్రస్తుతం 6.8 అడుగులకు పడిపోవ డంతో సకాలంలో వర్షాలు కురవకపోతే ఖరీఫ్ పం టల సాగు ఎలా అన్న ప్రశ్న అన్నదాతలను వేధిస్తోం ది. ఈ రిజర్వాయర్‌ను ప్రకృతి సహజసిద్ధంగా వచ్చే నీటిని నిల్వ చేసేలా నిర్మించగా, వర్షపు నీరు వాగు లు, వంకలను దాటుతూ వచ్చి చేరుతుంది. నాడు బీడు భూములను సస్యశ్యామలంగా మార్చిన ప్రాజె క్టుగా పేరుండగా.. గత కొన్నేళ్లలో ఎదురుకాని గడ్డు పరిస్థితి ఈసారి రావడం గమనార్హం.

నీరు ఎలా?

గత సీజన్‌లో సరైన వర్షాలు పడలేదు. దీనికి తోడు ఈ ఏడాది ఎండలు మండిపోతున్నాయి. ఫలితంగా జిల్లాలోని అన్ని జలాశయాల మాదిరిగానే వైరా రిజర్వాయర్ ఎండుముఖం పట్టింది. వరుణుడు కరు ణిస్తే ఆయకట్టు పరిధిలో 25 వేల ఎకరాలు సాగు లోకి వస్తాయి. జూన్, జూలై నెలల్లో వర్షాలు కురిసి రిజర్వాయర్‌లోకి పూర్తి స్థాయిలోకి నీరు చేరితే ఆశిం చిన స్థాయిలో పంటలు సాగవుతాయి. ప్రధానంగా ఇల్లెందు, కారేపల్లి, ఏన్కూరు, కొణిజర్ల, కామేపల్లి ప్రాంతాల్లో కురిసిన వర్షపు నీరు చేరితేనే రిజర్వా యర్ నిండుతుంది. లేదంటే సాగర్ జలాలు విడు దల చేసినప్పుడు రిజర్వాయర్‌లో వదులుతారు. ఈసారి అటు వర్షాలు లేక.. ఇటు సాగర్ జలాలు విడుదల చేసే పరిస్థితి కానరాక వైరా రిజర్వాయర్ ఎడారిని తలపిస్తోంది. అధికారులు మాత్రం 16 అడుగుల మేర నీరు ఉంటేనే సాగు అవసరాలకు విడుదల చేయనున్నారు.

16 అడుగులు ఉంటేనే..



రిజర్వాయర్‌లో ప్రస్తుతం 6.8 అడుగుల మేర నీరు నిల్వ ఉన్నది. రిజర్వాయర్‌లో సుమారు 16 అడుగుల మేర నీరు ఉంటే సాగు అవసరాలకు విడుదల చేసే అవకాశం ఉంటుంది. లేదంటే కష్టమ వుతుంది. సకాలంలో వర్షాలు కురిస్తే పంటలకు ఏ ఇబ్బంది ఉండదు. – పి.శ్రీనివాస్, ఐబీ డీఈ, వైరా

గోదావరి జలాలు వస్తాయి..



రైతు పక్షపాతి అయిన మా ప్రభు త్వం నేతృత్వాన ఈ ఏడాదే సీతారామ ప్రాజెక్టు ద్వారా గోదావరి జలాలు వైరా రిజర్వా యర్‌లోకి చేరతాయి. దీంతో రైతులు ఆందోళన చెందాల్సిన పనిలేదు. ఆయకట్టు పరిధిలో నిస్సంకోచంగా పంటలు సాగు చేసు కోవచ్చు. – మాలోతు రాందాస్ నాయక్, ఎమ్మెల్యే

గడిచిన ఐదేళ్లలో రిజర్వాయర్ కనిష్ట నీటిమట్టం

సంవత్సరం	నీటి మట్టం (అడుగుల్లో)
2019 - 2020	10.4
2020 - 2021	13.6
2021 - 2022	11.7
2022 - 2023	15.8
2023 - 2024	6.8

ఇలాగే ఉంటే ఆరుతడి పంటలు..

ఇప్పటికే రిజర్వాయర్‌లో డెడ్ స్టోరేజీ స్థాయి 6.8 అడుగులకు నీటిమట్టం పడిపోయింది. త్వరలో వర్షా లు ఆశించిన స్థాయిలో కురిసి రిజర్వాయర్ నిండితే ఆయకట్టులో సాగు మొదలవుతుంది. లేకపోతే ఆరు తడి పంటలు సాగు చేయాల్సిందే. ఇక్కడ రైతులు ఏటా బీపీటీ రకం ధాన్యాన్ని సాగు చేస్తారు. అన్నపూ ర్ణగా పేరున్న రిజర్వాయర్ నిండి కనీసం 2.5 టీఎం సీల నీరు లేకపోతే వైరా, తల్లాడ, బోనకల్ మండ లాల పరిధిలో సాగు కష్టమేనని చెబుతున్నారు.

గోదావరి జలాలు వస్తేనే..

రిజర్వాయర్ నుండి మిషన్ భగీరథ పథకం ద్వారా జిల్లాలోని 11 మండలాలకు రోజుకు కోటి లీటర్ల మేర తాగునీటిని విడుదల చేస్తున్నారు. దీంతో రిజ ర్వాయర్‌లో 1.28 టీఎంసీలు నీరు నిల్వ ఉండేలా మిషన్ భగీరథ అధికారులు నిత్యం పర్యవేక్షిస్తు న్నారు. కాగా, రాష్ట్రప్రభుత్వం సీతారామ ప్రాజెక్టు ద్వారా వైరా రిజర్వాయర్‌లోకి గోదావరి జలాలను విడుదల చేసేందుకు ఇప్పటికే రూ.100కోట్లకు పైగా అంచనా విలువలతో లింక్ కాల్వ నిర్మాణానికి శ్రీకా రం చుట్టింది. ఈపనులు యుద్ధప్రతిపాదిక పనులు సాగుతున్నప్పటికీ ఆగస్టు కల్లా గోదావరి జలాలు వస్తాయా అన్నది ప్రశ్నార్థకంగా మిగిలింది.

కృతజ్ఞతలు చెబుతా.. సమస్యలు పరిష్కరిస్తా

- త్వరలోనే కొత్తరేషన్‌కార్డులు, పింఛన్లు
- ప్రభుత్వ స్థలాలన్నీ పరిరక్షిస్తాం
- రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి



సత్యనారాయణపురంలో మాట్లాడుతున్న మంత్రి పొంగులేటి, పక్కన నాయకులు

ఖమ్మంరూరల్: పాలేరు నియోజకవర్గ ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారంతో పాటు వారి కలలను నెరవేర్చడానికి అహర్నిశలు కృషి చేస్తానని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి వెల్లడించారు. ఖమ్మం రూరల్ మండలం లోని పలు గ్రామాల్లో శనివారం పర్యటించిన ఆయన సమావేశాల్లో మాట్లాడారు. ఇప్పుడు ఎన్నికలు లేకున్నా గ్రామాలకు రావడానికి ప్రజ లకు కృతజ్ఞతలు చెప్పడంతో పాటు సమస్య లను స్వయంగా పరిశీలించేందుకేనని తెలిపారు. పాలేరు నియోజకవర్గం తన సొంత ఇల్లని, ఇక్కడ ప్రజలు తన కుటుంబ సభ్యులేనని వారికి ఏ కష్టమొచ్చినా ఇంటికి పెద్ద కొడుకులా ఆదు కుంటానని వెల్లడించారు. కోరి తెచ్చుకున్న ఇం దిరమ్మ రాజ్యంలో అందరికీ న్యాయం చేయ డమే ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. పాలేరు ప్రజల కష్టంతోనే ఎమ్మెల్యేగా గెలిచి మంత్రి పదవి దక్కించుకున్న తాను ఏడాదిలోగా నియో జకవర్గంలోని అన్ని గ్రామాల్లో సీసీ రోడ్లు వేయి స్తానని ప్రకటించారు. అంతేకాక రాష్ట్రవ్యాప్తంగా రాబోయే ఐదేళ్లలో పక్కా ఇళ్లు పూర్తి చేయనుండ గా.. పాలేరులో మాత్రం మూడేళ్లలోనే అందరికీ ఇళ్లు కట్టిస్తానని తెలిపారు. ముందుగా అత్యంత పేదలకు, ఆతర్వాత పేదలకు ఇళ్లు మంజూరు చేయిస్తానని మంత్రి పేర్కొన్నారు. ఇక ప్రభుత్వ స్థలాలను ఆక్రమించిన వారు తన బంధువులైనా స్వాధీనం చేసుకుని రక్షిస్తామని, వాటిని అర్హు లైన పేదలకు పంపిణీ చేస్తామని తెలిపారు. కాగా, గత పదేళ్లలో ఒక్క కొత్త రేషన్‌కార్డు, పిం ఛన్ ఇవ్వలేదని, ఎన్నికల కోడ్ ముగియగానే అర్హులందరికీ రేషన్‌కార్డులు, పింఛన్లు మంజూ రు చేస్తామని పేర్కొన్నారు. ఇక యువత చెడు వ్యసనాలకు బానిసలు కాకుండా గంజాయి రవాణా, అమ్మకం విషయంలో పోలీసులు ఉక్కుపాదం మోపాలని మంత్రి పొంగులేటి సూచించారు. ఈ సమావేశాల్లో కాంగ్రెస్ నాయ కులు బాలసాని లక్ష్మీనారాయణ, రాయల నాగే శ్వరరావు, కళ్లెం వెంకటరెడ్డి, బైరు హరినాథ బాబు, మద్ది వీరారెడ్డి, మల్లారెడ్డి, దండ్యాల వెం కటేశ్వర్లు, బండి జగదీష్, రామ్మూర్తినాయక్, తిప్పని రాజశేఖర్‌రెడ్డి, తోట వీరభద్రం, పల్లెర్ల పాండు, తోట చినవెంకటరెడ్డి, చింతమళ్ల రవికు మార్, యాకూబ్, తమ్మినేని నవీన్, సీపీఐ నాయకులు దండి సురేష్ పాల్గొన్నారు.

క్లుప్తంగా

అడవుల సంరక్షణే లక్ష్యం కావాలి..



ఎఫ్ఆర్ఓ దంపతులను సన్మానిస్తున్న డీఎఫ్ఓ, ఉద్యోగులు

సత్తుపల్లిటౌన్: అటవీ శాఖ ఉద్యోగులు అంకిత భావంతో విధులు నిర్వర్తిస్తూ అడవుల సంరక్షణకు కృషి చేయాలని జిల్లా అటవీశాఖాధికారి సిద్ధార్థ విక్రమ్‌సింగ్ సూచించారు. సత్తుపల్లి ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్‌గా పనిచేస్తూ ఉద్యోగ విరమణ చేసిన గుర్రం హుస్సేన్ – జయలక్ష్మి దంపతులను శనివారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా డీఎఫ్ఓ మాట్లాడుతూ.. 31 ఏళ్ల పాటు అటవీశాఖలో పనిచేసిన హుస్సేన్ అడవుల సంరక్షణకు చేసిన సేవలను కొనియాడారు. సత్తుపల్లి ఎఫ్‌డీఓ మంజుల, రేంజర్ స్నేహలత, బీఆర్ఓ ముత్యాలరావు, సెక్షన్ ఆఫీసర్లు నర్సింహ, మంగారావు, మదన్, శిల్పతో పాటు బీట్ ఆఫీసర్లు, ఉద్యోగులు పాల్గొన్నారు.

ముగిసిన కరాటే శిక్షణ శిబిరం



సర్టిఫికెట్లు అందుకున్న క్రీడాకారులతో డీవైఎస్ఓ, డీఈఓ తదితరులు

ఖమ్మంస్పోర్ట్స్: జిల్లా యువజన, క్రీడాశాఖ ఆధ్వర్యాన ఖమ్మంలోని పటేల్ స్టేడియంలో నెల రోజులుగా నిర్వహిస్తున్న కరాటే శిక్షణ శిబిరం శనివారం ముగిసింది. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో డీవైఎస్ఓ టి.సునీల్‌కుమార్‌రెడ్డి పాల్గొని కరాటే శిక్షణ తీసుకున్న వారు నిరంతరం ప్రాక్టీస్ చేయాలని.. తద్వారా మరింత రాటుదేలి పోటీలకు హాజరయ్యే అవకాశం ఏర్పడుతుందని తెలిపారు. కాగా, శిక్షణకు ఎక్కువగా ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు హాజరుకావడం విశేషమన్నారు. కార్యక్రమంలో డీఈఓ సోమశేఖరశర్మ, కోచ్‌లు జి.రాము, హరీశ్‌కుమార్, సురేశ్‌కుమార్, తాహెర్ పాల్గొన్నారు.

ఎస్టీలకు రిజర్వేషన్ 10శాతం ఉండాల్సిందే..



మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే చంద్రావతి

ఖమ్మంఅర్బన్: ఎస్టీలకు 10 శాతం రిజర్వేషన్లు ఉండాల్సిందేనని గిరిజన సంఘం నాయకులు స్పష్టం చేశారు. ఖమ్మంలో శనివారం ఆల్ ఇండియా బంజారా సేవా సంఘం జిల్లా కమిటీ ఆధ్వర్యాన నిర్వహించిన సమావేశంలో మాజీ ఎమ్మెల్యే బానోతు చంద్రావతి, గిరిజన సంఘం గౌరవ అధ్యక్షుడు తేజావత్ జోగురాంనాయక్ మాట్లాడుతూ జనాభా ప్రాతిపదికన ప్రభుత్వం జీఓ 33 ద్వారా ఇచ్చిన రిజర్వేషన్లను తగ్గించేలా జరుగుతున్న కుట్రలకు వ్యతిరేకంగా పోరాడాలని పిలుపునిచ్చారు. నాయకులు కిషన్‌నాయక్, బానోత్ బక్కీనాయక్, జర్పుల భీముడు నాయక్, జెడ్.రాందాస్, శివాజీనాయక్, బి.బి చ్చారావు, సునీల్‌నాయక్ మాట్లాడారు.

కవిత కాలేజీ అధ్యాపకుడికి డాక్టరేట్



పవన్‌ను సన్మానిస్తున్న కరస్పాండెంట్, అధ్యాపకులు

ఖమ్మంసహకారనగర్: ఖమ్మం గట్టయ్య సెంటర్‌లోని కవిత డిగ్రీ, పీజీ కళాశాల బయోటెక్నాలజీ అధ్యాపకుడు గాదె పవన్‌కుమార్‌కు డాక్టరేట్ లభించింది. ఆయన ప్రొఫెసర్ రాజేందర్ పర్యవేక్షణలో సమర్పించిన పరిశోధనాత్మక గ్రంథానికి హైదరాబాద్‌లోని చైతన్య డీమ్డ్ యూనివర్సిటీ నుంచి డాక్టరేట్ ప్రకటించారు. శనివారం కళాశాలలో కరస్పాండెంట్ పారుపల్లి ఉషాకిరణ్‌కుమార్, ప్రిన్సిపాళ్లు డాక్టర్ సీహెచ్. రాధాకృష్ణమూర్తి, డాక్టర్ పారుపల్లి రోజారాణి, అధ్యాపకులు అభినందించారు.

తొలిరోజు హాజరు అంతంతే..



సిరిపురంలో పుస్తకాలు అందజేస్తున్న అధ్యాపకులు

ఖమ్మం సహకారనగర్: జూనియర్ కళాశాలలు శనివారం పునఃప్రారంభమయ్యాయి. అయితే, చాలా కళాశాలలకు ఒకరిద్దరు విద్యార్థులే హాజరయ్యారు. ప్రథమ సంవత్సరం ప్రవేశాలు తక్కువగా కావడం, ఇంటర్ సప్లిమెంటరీ పరీక్షలు జరుగుతున్న క్రమంలో విద్యార్థులు అంతంత మాత్రంగానే హాజరైనట్లు తెలుస్తోంది. అయితే, కళాశాలకు హాజరైన ద్వితీయ సంవత్సరం విద్యార్థులకు ప్రిన్సిపాళ్లు, అధ్యాపకులు మొదటి రోజునే పాఠ్య పుస్తకాలు అందజేశారు. కాగా, విద్యార్థుల హాజరుశాతం పెరిగేలా పర్యవేక్షించాలని ప్రిన్సిపాళ్లకు సూచించినట్లు జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి కె.రవిబాబు తెలిపారు.

ఫిట్‌'లెస్' స్కూల్ బస్సులు..

- ఫిట్‌నెస్ సర్టిఫికెట్ల గడువు ముగిసినా పట్టించుకోని 'ప్రైవేట్' యాజమాన్యాలు
- 450 బస్సుల్లో 50 బస్సులకే ఫిట్‌నెస్
- త్వరలోనే తెరుచుకోనున్న పాఠశాలలు
- సర్టిఫికెట్ లేకుండా రోడ్డెక్కితే సీజ్ చేస్తామంటున్న అధికారులు



ప్రైవేట్ స్కూల్ బస్సులు

ఖమ్మంక్రైం: వేసవి సెలవుల అనంతరం ఈనెల రెండో వారంలో పాఠశాలలు తెరుచుకోనున్నాయి. అయితే, జిల్లాలోని ప్రైవేట్ పాఠశాలల్లో ఇప్పటికే ప్రవేశాలు కల్పించడంతో పాటు పుస్తకాలు, యూనిఫాంల అమ్మకం మొదలుపెట్టినట్లు తెలుస్తోంది. విద్యార్థుల సంఖ్య పెంచుకోవడం, ఆదాయ మార్గాలపైనే దృష్టి సారించిన యాజమాన్యాలు పిల్లల భద్రతకు సంబంధించి బస్సుల ఫిట్‌నెస్‌ను పట్టించుకోకపోవడం గమనార్హం.

బస్సులు 450కి పైగానే..

జిల్లాలోని ప్రైవేట్ స్కూళ్లకు సుమారు 450 బస్సులు ఉన్నాయి. ఆయా బస్సులకు గత ఏడాది తీసుకున్న ఫిట్‌నెస్ సర్టిఫికెట్ల గడువు మే 15వ తేదీన ముగిసింది. ఇందులో ఇప్పటివరకు 50 బస్సులను మాత్రం ఫిట్‌నెస్ పరిశీలన కోసం తీసుకొచ్చారని రవాణాశాఖ వర్గాలు చెబుతున్నాయి. త్వరలో పాఠశాలలు తెరుచుకోనున్న నేపథ్యాన అందరూ బస్సులను రవాణా శాఖ కార్యాలయానికి తీసుకెళ్లి తనిఖీ చేయించుకుని సర్టిఫికెట్ తీసుకోవాల్సి ఉంది. అప్పుడే రహదారులపై తిరగడానికి అనుమతి లభిస్తుంది.

ఫిట్‌నెస్ అంటే..

స్కూల్ బస్సుల ఇంజన్ నుంచి టైర్ల వరకు రవాణాశాఖ నిబంధనల మేరకు మెరుగ్గా ఉండాలి. చివరకు బస్సులో సీట్లు చిరిగిపోయినా ఫిట్‌నెస్ లేదని రవాణా శాఖ అనుమతి నిరాకరిస్తారు. ఇలా ప్రతీ అంశాన్ని పరీక్ష చేశాక సర్టిఫికెట్ జారీ చేస్తారు.

గడువు ముగిసినా..

స్కూల్ బస్సులకు గత ఏడాది జారీ చేసిన ఫిట్‌నెస్ సర్టిఫికెట్ల గడువు మే 15వ తేదీన ముగిసింది. దీంతో ఆ వెంటనే రవాణా శాఖ కార్యాలయాకు తీసుకెళ్తే అన్ని పరీక్షలు చేసి, నిశితంగా పరిశీలించాక కొత్త సర్టిఫికెట్ జారీ చేస్తారు. ఇదంతా తెలిసినప్పటికీ ప్రవేశాలపైనే దృష్టి సారించిన యాజమాన్యాలు ఫిట్‌నెస్ సర్టిఫికెట్‌ను పట్టించుకోవడం లేదు. ఈ క్రమాన కొందరు పూర్తిగా డొక్కు అయిన బస్సులను సైతం రహదారులపై తిప్పుతూ విద్యార్థుల భద్రతను గాలిలో దీపంలా మార్చుతున్నారనే ఆరోపణలు ఉన్నాయి. ఈ విషయంలో యాజమాన్యాలకు అవగాహన కల్పించాల్సిన రవాణా శాఖ అధికారులు సైతం ఏదైనా ఘటన జరిగినప్పుడే హడావుడి చేయడం తప్ప ముందస్తుగా స్పందించకపోవడం విమర్శలకు తావిస్తోంది.

సర్టిఫికెట్ లేకపోతే సీజ్

స్కూల్ బస్సులకు సంబంధించి ఫిట్‌నెస్ సర్టిఫికెట్ లేకుండా విద్యార్థుల రవాణాకు ఉపయోగిస్తే సీజ్ చేస్తాం. పాఠశాలలు తెరిచే నాటికి అన్ని బస్సులకు ఫిట్‌నెస్ సర్టిఫికెట్ తప్పనిసరిగా తీసుకోవాలి. పాఠశాలలు ప్రారంభమైన మొదటిరోజు నుంచే తనిఖీలు చేపడుతూ ఎవరైనా నిబంధనలు ఉల్లంఘించినట్లు తేలితే బస్సులు సీజ్ చేయడమే కాక జరిమానా సైతం విధిస్తాం.

–వెంకటరమణ, ఎంవీఐ

మహాసభల వెబ్‌సైట్‌ను ప్రారంభించిన మంత్రి



వెబ్‌సైట్‌ను ప్రారంభిస్తున్న మంత్రి పొంగులేటి, యూనియన్ బాధ్యులు

ఖమ్మంసహకారనగర్: టీయూడబ్ల్యూజే (ఐజేయూ) రాష్ట్ర మూడో మహాసభల సందర్భంగా రూపొందించిన వెబ్‌సైట్ https://tuwjiju.bolgspot.com ను రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి శనివారం ఖమ్మంలో ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ. రాష్ట్ర మహాసభలను ఈ నెల 18, 19, 20వ తేదీల్లో ఖమ్మంలో నిర్వహించనుండటం అభినందనీయమన్నారు. యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు కె.రాంనారాయణ, జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు వనం వెంకటేశ్వర్లు, ఏనుగు వెంకటేశ్వరరావుతో పాటు నర్వనేని వెంకటరావు, ఖదీర్, మాటేటి వేణుగోపాల్, సామినేని మురారి, ఆవుల శ్రీనివాసరావు, కనకం సైదులు, నల్లజాల వెంకటరావు, భూపాల్, మైస పాపారావు, చెరుకుపల్లి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజాదరణ తట్టుకోలేకే ఆరోపణలు..



మాట్లాడుతున్న కాంగ్రెస్ నాయకుడు రవి, పక్కన సోమచంద్రశేఖర్

ఖమ్మంవన్‌టౌన్/ఖమ్మంమామిళ్లగూడెం: మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డికి వస్తున్న ప్రజాదరణను తట్టుకోలేకే కొందరు తప్పుడు ప్రచారం చేస్తున్నారని కాంగ్రెస్ నాయకులు డాక్టర్ పిడమర్తి రవి, వక్కలగడ్డ సోమ చంద్రశేఖర్ పేర్కొన్నారు. ఖమ్మంలో శనివారం వారు మాట్లాడుతూ పొంగులేటి కుల మతాలకతీతంగా అందరికీ అండగా నిలిచే వ్యక్తి అని, ఆయనకు వస్తున్న పేరును సహించలేక కొందరు అప్రతిష్టపాలు చేయాలని చూస్తున్నారని తెలిపారు. కాగా, మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డిపై కులం పేరుతో బురదచల్లడం బాధాకరమని పీసీసీ మాజీ సభ్యుడు, భద్రాద్రి ప్రాంత పరిరక్షణ సమితి అధ్యక్షుడు డాక్టర్ బూసిరెడ్డి శంకర్‌రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. ఖమ్మంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ మంత్రి పదవి చేపట్టిన కొన్నాళ్లలోనే అభివృద్ధి, సంక్షేమంపై సహచర మంత్రులతో కలిసి పొంగులేటి దృష్టి సారించగా.. తప్పుడు ప్రచారం చేయడం సరికాదన్నారు.

విద్యుత్ సమస్యలా..?

అధికారుల ఫోన్ నంబర్లు వెల్లడించిన శాఖ

ఖమ్మంవ్యవసాయం: విద్యుత్ వినియోగదారుల సౌకర్యం కోసం జిల్లాలోని సంస్థ అధికారుల ఫోన్ నంబర్లను ఎన్పీడీసీఎల్ ఎస్ఈ ఎ.సురేందర్ శనివారం విడుదల చేశారు. ఖమ్మంటౌన్, ఖమ్మంరూరల్, మధిర, వైరా, సత్తుపల్లి డివిజన్ల పరిధిలోని డీఈలు, ఏడీఈలు, ఏఈల ఫోన్ నంబర్లను ప్రకటించారు. వినియోగదారులు విద్యుత్ సంబంధిత సమస్యల పరిష్కారం కోసం ఏఈల దృష్టికి ఫోన్ ద్వారా తీసుకెళ్లవచ్చని, అయినా పరిష్కారం కాకపోతే ఏడీఈలు, ఆపై డీఈలకు వివరించొచ్చని ఎస్ఈ వెల్లడించారు.

విద్యుత్ అధికారుల ఫోన్ నంబర్లు

సెక్షన్	అధికారి	హోదా	సెల్ నంబర్
ఖమ్మం టౌన్–1	ఎం.మౌలిక	ఏఈ	94408 11540
టౌన్–2	జి.నాగేశ్వరరావు	ఏఈ	94408 11541
టౌన్–5	జె.ప్రభాకర్‌రావు	ఏఈ	83339 23907
సబ్ డివిజన్	సీహెచ్.నాగార్జున	ఏడీఈ	94408 11529
టౌన్–3	బి.తావుర్యా	ఏఈ	94408 11542
టౌన్–4	మహ్మద్ ఖదీర్	ఏఈ	94910 58654
సబ్ డివిజన్	వై.రమేశ్‌కుమార్	ఏడీఈ	94408 11237
రఘునాథపాలెం	ఏ.ఇందిర	ఏఈ	83339 23904
మంచుకొండ	పి.సతీష్	ఏఈ	94408 11549
బల్లేపల్లి	ఆర్.భాస్కర్‌రావు	ఏఈ	91826 92909
సబ్ డివిజన్	ఎం.సంజీవకుమార్	ఏడీఈ	94408 11221
చింతకాని	సీహెచ్.వెంకన్న	ఏఈ	94408 11548
కొణిజర్ల	ఎస్.స్వాతి	ఏఈ	94408 11559
పెద్దగోపతి	ఆర్.సురేశ్	ఏఈ	79016 78199
నాగులవంచ	ఎ.ఉమామహేశ్వరి	ఏఈ	94409 08211
సబ్ డివిజన్	ఐ.తిలక్	ఏడీఈ	94408 11531
కొత్త లింగాల	ఎన్.శ్రీనివాసులు	ఏఈ	94408 14148
కారేపల్లి	జి.విజయ్‌కుమార్	ఏఈ	94408 14147
చీమలపాడు	కె.రామకృష్ణ	ఏఈ	79016 78201
సబ్ డివిజన్	వైబీ.ఆనందకుమార్	ఏడీఈ	94408 11518
పల్లెగూడెం	ఎస్.రామారావు	ఏఈ	94910 58655
ఏదులాపురం	ఎం.క్రాంతిసింహా	ఏఈ	94408 11546
ఆరెంపుల	కె.అనంతప్రకాష్	ఏఈ	83310 35408
తిరుమలాయపాలెం	జి.రవికుమార్	ఏఈ	94408 11545
సబ్ డివిజన్	జి.రామకృష్ణ	ఏడీఈ	94910 61731
ముదిగొండ	ఎం.శ్రీనివాసరావు	ఏఈ	94408 11543
వమ్మి	బి.నారాయణ	ఏఈ	79016 78202
సబ్ డివిజన్	జి.భీమ్‌సింగ్	ఏడీఈ	83741 02657
నేలకొండపల్లి	కె.రామారావు	ఏఈ	94408 11511
కూసుమంచి	పి.గ్రేస్ సుజన్	ఏఈ	94408 11544
పాలేరు	జి.వెంకన్న	ఏఈ	79016 78189
రాజేశ్వరపురం	ఏ.బాలాజీ	ఏఈ	94910 58653
బచ్చోడు	జె.శంకర్	ఏఈ	94408 14150
సబ్ డివిజన్	బి.కోక్యా	ఏడీఈ	94408 11530
మధిర టౌన్	ఎస్.అనిల్‌కుమార్	ఏఈ	94408 11552
మధిర రూరల్	కె.నాగేశ్వరరావు	ఏఈ	90910 58652
ఎర్రుపాలెం	జి.అనూష	ఏఈ	94408 14144
మామునూరు	ఆర్.శ్రీనివాసరావు	ఏఈ	94406 28592
సబ్ డివిజన్	ఎం.అనురాధ	ఏడీఈ	94408 11533
వైరా టౌన్	ఎస్ఎస్ఎస్.కుమార్	ఏఈ	94408 14140
వైరా రూరల్	పి.వెంకటసాయికుమార్	ఏఈ	79016 78200
బోనకల్	డి.ఉమామహేశ్వరరావు	ఏఈ	94408 14143
సబ్ డివిజన్	బి.రామకృష్ణారావు	ఏడీఈ	83310 34988
తల్లాడ	ఎ.రాజేశ్	ఏఈ	94408 14139
కుర్నవల్లి	పి.సుందర్‌కుమార్	ఏఈ	83310 35409
ఏన్కూరు	ఉమాకాంత్	ఏఈ	94408 14142
సబ్ డివిజన్	ఎస్‌కే.ఖాదర్‌బాబా	ఏడీఈ	94408 14138
సత్తుపల్లి టౌన్	యూ.శరత్‌బాబు	ఏఈ	94408 14133
సత్తుపల్లి రూరల్	ఎస్.సుజాత	ఏఈ	94901 58656
వేంసూరు	జి.అంకారావు	ఏఈ	94408 14132
రాయుడుపాలెం	జె.అనిల్‌కుమార్	ఏఈ	83339 23903
సబ్ డివిన్	బి.ప్రసాద్ బాబు	ఏడీఈ	94408 14132
పెనుబల్లి	జి.రవితేజ	ఏఈ	94408 14137
లంకపల్లి	కె.భుజేంద్రకుమార్	ఏఈ	90147 63573
కల్లూరు	వి.గణేశ్	ఏఈ	94408 14141
పెదకోరుకొండి	జి.తిరుపయ్య	ఏఈ	83339 23905
సబ్ డివిజన్	ఎం.యాదగిరి	ఏడీఈ	83310 34987

డివిజనల్ ఇంజనీర్లు

ఖమ్మం టౌన్	ఎన్.రామారావు	డీఈ	94408 11506
ఖమ్మం రూరల్	సీహెచ్.నాగేశ్వరరావు	డీఈ	79010 93948
వైరా	ఎన్.కృష్ణ	డీఈ	79010 93942
సత్తుపల్లి	ఎల్.రాములు	డీఈ	94408 11297

6 నుంచి సహకార సంఘాలకు ఎన్నికలు

ఖమ్మంవ్యవసాయం: జిల్లాలోని పలు సహకార సంఘాలకు ఈ నెల 6 నుంచి 19వ తేదీ వరకు ఎన్నికలు నిర్వహించనున్నట్లు జిల్లా సహకార అధికారి సయ్యద్ ఖుర్షీద్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలోని మూడు మత్స్య సహకార సంఘాలు, ఒక లేబర్ కాంట్రాక్ట్ సహకార సంఘం, మూడు కల్లుగీత సహకార సంఘాలతో పాటు ఒక గొర్రెల సహకార సంఘానికి ఎన్నికలు ఉంటాయని పేర్కొన్నారు. మిగిలిన సంఘాలకు దశల వారీగా నిర్ణీత గడువులోగా ఎన్నికలు నిర్వహిస్తామని తెలిపారు. 1964 సహకార చట్టం ప్రకారం గడువు పూర్తయిన సంఘాలు అరవై రోజుల ముందుగా ఎన్నికల ప్రతిపాదనలను రాష్ట్ర సహకార ఎన్నికల అథారిటీ, జిల్లా సహకార అధికారికి సమర్పించాలని ఆయన సూచించారు.

స్మగ్లర్ల వాహనమంటూ వేట

ఢీకొనడంతో దెబ్బతిన్న రెండు వాహనాలు



ఘటనలో దెబ్బతిన్న వాహనాలు

కారేపల్లి: స్మగ్లర్లు వాహనంలో వెళ్తున్నారన్న సమాచారంతో ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు ఇంకో వాహనంలో వెంబడించారు. ఈ క్రమాన రెండు వాహనాలు ఢీకొని ధ్వంసమైన ఘటన శనివారం చోటుచేసుకుంది. భద్రాద్రి జిల్లా పాతపాల్వంచకు చెందిన మేడేపల్లి విజయ్‌కుమార్ తన కారులో ఇల్లెందు మీదుగా హైదరాబాద్ వెళ్తున్నాడు. ఇల్లెందు – ఖమ్మం ప్రధాన రహదారిలోని ఓసీ చెక్‌పోస్టు వద్ద ఎక్సైజ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు తనిఖీలు చేస్తుండగా విజయ్‌కుమార్ కారు వెళ్తుండటంతో అనుమానం వచ్చిన అధికారులు ఆయన కారును మరో వాహనంలో వెంబడించారు. ఈ క్రమాన గాంధీపురం రైల్వేగేట్ వేసి ఉండటంతో ఆయన కారును గాదెపాడు రైల్వే అండర్ బ్రిడ్జి నుంచి వెళ్లేందుకు వెనక్కి తిప్పుతుండగా అప్పటికే వెంబడిస్తూ వచ్చిన అధికారుల వాహనం ఢీకొంది. దీంతో రెండు వాహనాలు దిబ్బతిన్నాయి. ఆపై విజయ్‌కుమార్ వాహనంలో తనిఖీ చేయగా అనుమానాస్పద వస్తువులేమీ లభించలేదు. దీంతో ఆయన తమ వాహనాన్ని ఢీకొట్టాడని వాహనంతో సహా కారేపల్లి పోలీసుస్టేషన్‌కు తరలించగా.. అధికారులే తన కారును ఢీకొట్టారని విజయ్‌కుమార్ సైతం పోలీసులకు ఫిర్యాదు చేశాడు.

అవతరణ వేడుకలకు ముస్తాబు



కలెక్టరేట్‌లో జెండా ఆవిష్కరణకు జరుగుతున్న ఏర్పాట్లు

ఖమ్మంసహకారనగర్: తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది సంబురాలను ఆదివారం ఘనంగా నిర్వహించనున్నారు. ఈ సందర్భంగా కలెక్టరేట్‌లో ఉదయం 9 గంటలకు కలెక్టర్ వీపీ గౌతమ్ జాతీయ జెండాను ఆవిష్కరించనున్నారు. అనంతరం పోలీస్ బలగాల నుంచి గౌరవ వందనం స్వీకరించి సందేశం ఇస్తారు. అలాగే, ప్రభుత్వ కార్యాలయాల్లో ఉదయం 8.15 గంటలకు జాతీయ పతాకావిష్కరణ చేయాలని ఇప్పటికే ఆదేశించారు. అమరవీరుల స్థూపం వద్ద నివాళులర్పించడంతో పాటు తెలంగాణ తల్లి విగ్రహాలకు పూలమాలలు వేయాలని యంత్రాంగం సూచించింది. ఈ నేపథ్యాన కలెక్టరేట్, ఇతర ప్రభుత్వ కార్యాలయాలను విద్యుత్ లైట్లతో ముస్తాబు చేయడమే కాక జెండా ఆవిష్కరణ, ఇతర కార్యక్రమాల నిర్వహణకు ఏర్పాట్లు పూర్తిచేశారు.

హైదరాబాద్‌లో జిల్లా నేతలు



హైదరాబాద్ అమరవీరుల స్థూపం వద్ద ఎంపీ వద్దిరాజు, ఎమ్మెల్సీ మధు, మాజీ ఎమ్మెల్యే సండ్ర తదితరులు

ఖమ్మంమయూరిసెంటర్/సత్తుపల్లి: హైదరాబాద్‌లో శనివారం బీఆర్ఎస్ ఆధ్వర్యాన తెలంగాణ ఆవిర్భావ ఉత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా గన్‌పార్క్‌లోని అమరవీరుల స్థూపం వద్ద కొవ్వొత్తులతో నివాళులర్పించారు. రాజ్యసభ సభ్యుడు వద్దిరాజు రవిచంద్ర, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు, ఎమ్మెల్సీ తాత మధుసూదన్, మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య, భద్రాద్రి జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ దిండిగల రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు

ఖమ్మంమయూరిసెంటర్: తెలంగాణ ఆవిర్భావ దశాబ్ది ఉత్సవాల సందర్భంగా ప్రజలకు ఎంపీ నామ నాగేశ్వరరావు శనివారం ఒక ప్రకటనలో శుభాకాంక్షలు తెలిపారు. కేసీఆర్ నాయకత్వాన ఉద్యమించి సాధించుకున్న తెలంగాణను కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందని తెలిపారు. రాష్ట్రాన్ని సాధించి, బంగారు తెలంగాణగా తీర్చిదిద్దిన కేసీఆర్ చరిత్రలో నిలిచిపోతారని వెల్లడించారు.

మార్గమధ్యలో నిలిచిపోతున్న ఏసీ బస్సులు



కూసుమంచి సమీపాన మొరాయించిన లహరి బస్సు వద్ద ప్రయాణికులు

ఖమ్మంమయూరిసెంటర్: ఎండల దృష్ట్యా ప్రయాణికులు ఎక్కువగా ఆర్టీసీ బస్సుల్లో ఏసీ ఉన్న వాటిపైనే ఆసక్తి కనబరుస్తున్నారు. అయితే, సాంకేతిక లోపాలు, ఇతర కారణాలతో ఏసీ బస్సులు మార్గమధ్యలోనే నిలిచిపోతున్నాయి. ఖమ్మం నుంచి హైదరాబాద్‌కు శుక్రవారం సాయంత్రం వెళ్తున్న రాజధాని బస్సు టైర్ చౌటుప్పల్ వద్ద పంక్చర్ కావడంతో బస్సు నిలిచిపోగా ప్రయాణికులను మరో బస్సులో పంపించారు. ఇక శనివారం ఉదయం బెంగళూరు నుంచి ఖమ్మం వస్తున్న లహరి ఏసీ బస్సు కూసుమంచి సమీపాన నిలిచిపోయింది. సాంకేతిక కారణాలతో ఈ బస్సు నిలిచిపోగా ప్రయాణికులు ఎండలో అవస్థ పడ్డారు. అర గంట తర్వాత ఆ మార్గంలో వచ్చిన మరో లహరి ఏసీ బస్సులో ప్రయాణికులను ఎక్కించినా నిల్చునే స్థలం కూడా లేక ఇబ్బందులు ఎదుర్కొన్నారు.

రైలుకింద పడి వ్యక్తి ఆత్మహత్య

మధిర: కుటుంబ కలహాల నేపథ్యాన ఓ వ్యక్తి రైలు కింద పడి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. మధిర మండలం దెందుకూరుకు చెందిన రైతు కొల్లూరు శ్రీనివాసరావు (54) శనివారం వ్యక్తిగత కారణాలతో మధిర రైల్వే ఓవర్ బ్రిడ్జి కింద ఎగువ వైపునకు వెళ్తున్న రైలు కింద పడి ఆత్మహత్య చేసుకున్నారు. ఘటనపై కేసు నమోదు చేసినట్లు జీఆర్పీ హెడ్ కానిస్టేబుల్ వేణుగోపాల్‌రెడ్డి తెలిపారు.

ఖమ్మంలో యువకుడు..

ఖమ్మం క్రైం: రైలు కింద ఓ యువకుడు ఆత్మహత్యకు పాల్పడ్డాడు. జీఆర్పీహెడ్ కానిస్టేబుల్ సత్యనారాయణరెడ్డి తెలిపిన వివరాలు.. ఖమ్మం రూరల్ మండలం గుదిమళ్ల ప్రాంతానికి చెందిన బానోతు ప్రసాద్(25) ఇటీవల ప్రేమ వివాహం చేసుకున్నాడు. ఆయన శనివారం రాత్రి అతను ధ్వంసలాపురం వద్ద రైలు కింద పడి ఆత్మహత్యకు చేసుకున్నాడు. కుటుంబకలహాలే ఇందుకు కారణమని తెలుస్తుండగా, ఆయన వద్ద లభించిన ఆధారాల ప్రకారం కుటుంబీకలకు సమాచారం ఇచ్చి ముక్కలైన మృతదేహాన్ని అన్నం సేవా ట్రస్ట్ చైర్మన్ శ్రీనివాసరావు సహకారంతో మార్చురీకి తరలించారు.

ఈతకు వెళ్లిన యువకుడు మృతి

బోనకల్: మండల కేంద్రంలోని సరిహద్దు చెక్‌పోస్టు సమీపాన వ్యవసాయ బావిలో ఈతకు వెళ్లిన ఓ యువకుడు ప్రమాదవశాత్తు మృతిచెందాడు. ఏపీలోని ఓజిలీ మండలం ఆర్మేనీపాడుకు చెందిన పనబాక నాగూర్ (19) మండల కేంద్రంలోని బోర్డర్ చెక్‌పోస్టు వద్ద మొక్కజొన్న స్టాక్ పాయింట్ నిర్మాణ పనుల్లో సూపర్‌వైజర్‌గా పనిచేస్తున్నాడు. ఆయన శనివారం మరో సూపర్‌వైజర్‌తో కలిసి వ్యవసాయ బావి వద్ద ఈతకు వెళ్లాడు. అక్కడ ప్రమాదవశాత్తు నాగూర్ మృతి చెందడంతో పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

చెట్టును ఢీకొట్టిన వ్యాన్.. డ్రైవర్ మృతి

తల్లాడ: మండలంలోని మిట్టపల్లి హైవే బ్రిడ్జి సమీపాన వ్యాన్ చెట్టుకు ఢీకొట్టిన ఘటనలో డ్రైవర్ మృతి చెందాడు. తల్లాడ పోలీసుల కథనం ప్రకారం.. జనగామ జిల్లా స్టేషన్ ఘన్‌పూర్‌కు చెందిన డ్రైవర్ వక్కల శ్రీనివాస్ వరంగల్ నుంచి డీసీఎంలో తిరువూరు వెళ్లి సరుకులు అన్‌లోడ్ చేసి శనివారం ఉదయం వస్తున్నాడు. ఈ క్రమంలో మిట్టపల్లి హైవే బ్రిడ్జి దాటాక చెట్టును ఢీకొట్టాడు. దీంతో శ్రీనివాస్ క్యాబిన్‌లో ఇరుక్కుపోగా, ఎస్ఐ కొండల్‌రావు చేరుకుని జేసీబీ సాయంతో ఆయనను బయటకు తీయించి 108లో ఖమ్మం తరలిస్తుండగా మృతి చెందాడు. ఘటనపై కేసు నమోదు చేసినట్లు హెడ్ కానిస్టేబుల్ టి.వెంకటేశ్వర్లు తెలిపారు.

ద్విచక్ర వాహనం ఢీకొని వృద్ధుడు..

ఖమ్మంక్రైం: ద్విచక్రవాహనం ఢీకొని ఓ వృద్ధుడు మృతి చెందిన ఘటన ఖమ్మంలో శనివారం చోటు చేసుకుంది. వ్యవసాయ మార్కెట్ హమాలీ కోడి కొమురయ్య (65) ప్రకాష్‌నగర్ మీదుగా సైకిల్‌పై వెళ్తూ రోడ్డు దాటుతుండగా వేగంగా వచ్చిన ద్విచక్రవాహనం ఢీకొట్టడంతో తీవ్రగాయాల పాలై మృతి చెందాడని సీఐ రమేష్ తెలిపారు. ఆయనకు భార్య సుభద్ర, ముగ్గురు కుమార్తెలు ఉన్నారు.

చికిత్స పొందుతున్న వృద్ధుడు...

ఖమ్మంరూరల్: మండలంలోని రెడ్డిపల్లి వద్ద రోడ్డుప్రమాదంలో గాయపడిన సంగోజు వీరాచారి (62) చికిత్స పొందుతూ మృతి చెందాడు. గ్రామానికి చెందిన వీరాచారి శుక్రవారం రాత్రి షాపునకు వెళ్తుండగా గుర్తుతెలియని వాహనం ఢీకొట్టింది. దీంతో తీవ్రంగా గాయపడిన ఆయనను ఖమ్మం తరలించగా చికిత్స పొందుతూ శనివారం మృతి చెందాడని ఎస్ఐ రామారావు తెలిపారు.